భోగి మంటల్లో జీఓ నెంబర్ 1 ప్రతుల దగ్ధం

విశాలాంధ్ర - విశాఖ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలతో విడుదల చేసిన జీఓ నెంబర్ 1ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం తెల్లవారు జామున జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద భోగి మంటలో జీఓ ప్రతులను తగులబెట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు మాట్లాడుతూ సభలు, సమావేశాలు, రోడ్డు షోలు, ప్రదర్శనలను ప్రతిపక్షాలు నిర్వహించారదని బ్రిటిష్ కాలం నాటి చట్టాన్ని జీఓ నెంబర్ 1 పేరుతో విడుదల చేసిందని, ఇది అత్యంత హేయమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. ఇటీవల జీఓను సవాల్ చేస్తూ సీపీఐ అత్యున్నత నాయస్థానంలో ప్రజావాజ్యం వేయగా విచారణ చేపట్టిన కోర్టు జీఓ అమలును 23 వ తేదీ వరకు నిలుపుదల చేయాలని ఆదేశించిన అంశం ప్రస్తా విస్తూ ఇది జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టని, ఇప్పటికైనా జీఓ ను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి హోదాలో జగన్ మోహన్ రెడ్డి పరదాలు కట్టుకుని ఏ ప్రాంతం వెళితే ఆ ప్రాంతం ప్రజలకు ఇబ్బందులు కలిగించినా పరవాలేదా? అని ప్రశ్నిస్తూ రాజ్యాంగం కల్పించిన హక్కులు కాలరా స్తున్నారని, ఇటువంటి అప్రజాస్వామ్య ప్రజా వ్యతిరేక బిల్లును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ విమల, ఎస్కే రెహమాన్, పి.చంద్రశేఖర్, సిఎస్ క్షేత్రపాల్, నాయకులు ఎస్ మురళి, జి.కాసులరెడ్డి, ఎ.దేముడమ్మ, బీబీ, ఎస్ నాగభూషణం, పి.గోవింద్, యు.నాగరాజు, కె లక్ష్మణ రావు, సీహెచ్ కాసుబాబు, బి.చిరంజీవి, ఎ.రవి, సందీప్, కె.ప్రసాద్, ఎస్.అప్పన్న, పి.ఎ.రాజు, టివి.రావు, పివి.రావు, తదితరులు పాల్గొన్నారు.

చోడవరం : అధికార ప్రభుత్వం విడుదల చేసిన చీకటి జీ.ఒ. నెంబరు 1 తక్షణమే రద్దు చేయాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేశారు. చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ప్రజాసంఘాలు, సీపీఐ. నేత ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఆందోళనలో జీ.ఒ. నెం.1 రద్దు చేయాలని కోరుతూ భోగిమంటలో జీ.ఓ ప్రతులను మంటల్లో వేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లి మాట్లాడుతూ ప్రజా స్వామ్యాన్ని కూనీ చేసే పద్ధతిలో అధికార ప్రభుత్వం వ్యవహరించడం అన్యాయం అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ దేవుడు పిల్లి మాణిక్యం అప్పారావు జగదీష్ శ్రీనివాసరావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొమ్మాది : సీపీఐ మధురవాడ సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జీఓ నెంబర్ 1 రద్దు చేయాలని ఈరోజు మధుర వాడ జోన్ 2 ప్రక్కన జీఓ నెంబర్ 1 పేపర్‌లను భోగి మంటలో వేయడం జరిగింది. మధురవాడ ఏరియా కార్యదర్శి వాండ్రాసి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగన్ మోహన్ రెడ్డి జీఓ నెంబర్ 1 పెట్టి రోడ్డు పక్కన ధర్నాలు బహిరంగ సభలు పెట్టరాదన్ని ఈ జీఓ ను తీసుకొచ్చారు. ప్రతి పక్షలు, వామ పక్షలు రాష్ట్ర ప్రభుత్వం చేస్తూన్న దురదృష్ట పాలన ప్రజలలోకి తీసుకు వెళ్ళనీవ కుండా ఈ లాంటి జీఓ లను తీసుకొచ్చారు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ జీఓ నెంబర్ 1ని రద్దు చేయాలని కోర్టులో పిటిషన్ వేసారు వేంటనే ఈ జీఓ నెంబర్ 1ను రద్దు చేయాలని సీపీఐ డిమాండ్ చేస్తుంది. ఈ జీఓ నెంబర్ ను రద్దు చేసేంతవరకు పోరాడుతామన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు ఎమ్ ఎ.భేగం, జి వేలంగణరావు, అప్పల రాజు, రాంబాబు, ముఠా కార్మికులు బంగారయ్య, సోమరులు, అప్పన్న, కన్నయ్య పాల్గొన్నారు.

మల్కాపురం : పశ్చిమ నియోజకవర్గం ప్రాంతం పరిధిలో మల్కాపురం జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన భోగి మంటలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో పశ్చిమ నియోజక వర్గం కార్యదర్శి సత్యాంజనేయ సహాయ కార్యదర్శి గుడాల రాంబాబు శనివారం భోగి పర్వదినాన పురస్కరించుకొని ఈ ప్రభుత్వం ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే జీవో నెంబర్ ఒకటిని భోగిమంటలో సీపీఐ పార్టీ నాయకులు కార్యకర్తలతో తగలబెట్టడం జరిగింది. అనంతరం మాటా్లడుతూ ప్రజా సమస్యలపై ఆందోళనలు అణచివే చేద్దుకు వైయస్సార్ ప్రభుత్వం వివిధ రూపాల్లో నిర్బంధాలు కొనసాగిస్తున్నదని విమర్శించారు. ఈ జీవోను ఒక రకంగా అధికార పార్టీకి మరొక విధంగా అమలు చేసు్తన్నది అన్ని రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్మిక శక్తులన్నీ ముక్తకంఠంతో జీవోను నిరసించాయి ప్రతిపక్షాలను గొంతు నొక్కి ఈ జీవోను రద్దు చేయాలని వైయస్సార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్కాపురం శాఖ కార్యదర్శి జి రామకృష్ణ కాకరలోవ శాఖ కార్యదర్శి ఎస్‌వి.త్రినాథ్ గాంధీ గ్రూప్ శాఖా కార్యదర్శి మధుసూదన్ రావు శ్రీహరిపురం శాఖ కార్యదర్శి గండి అప్పారావు సీనియర్ కామ్రేడ్స్ నూనెల సూరిబాబు బి.సత్యానందరావు డొక్కాడ గోపాల్ రావు డి తిరుపతిరావు క్రాంతి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గాజువాక : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జీఓ నెంబర్ -1ను తక్షణమే రద్దు చేయాలని సీపీఐ గాజువాక నియోజక వర్గం సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం గాజువాక కాకతీయ కూడలిలో సీపీఐ శ్రేణులు బోగి మంటల్లో జీఓ నెంబర్1 ప్రతులను దగ్ధం చేసారు. అనంతరం గాజువాక నియోజక వర్గం సీపీఐ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తూ, ప్రజా ఉద్యమాలను అణచి వేయడానికి పూను కోవడం అమానుషం అని అన్నారు. సభలు, సమావేశాలు జరుప కూడదని, ఎలాంటి ప్రదర్శనలకు అనుమతి లేదని , జీ.ఓ నెంబర్ 1 ను తీసుకు రావడం చట్ట విరుద్ధ మన్నా రు.ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఉద్యమ కారులను అణచి వేయాలనే రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ప్రజాస్వామిక వాదులంతా ఖండించాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమం లో సీపీఐ నాయకులు పల్లేటీ పోలయ్య, జి.ఆనంద్, ఏళ్ళేటీ శ్రీనివాసరావు, కె.అచ్యుత రావు, అప్పారి విష్ణు మూర్తి, పోతయ్యా, సోమేష్, పి.దుర్గారావు , తదితరులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ : ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జీఓ నెంబర్ -1ను తక్షణమే రద్దు చేయాలని సీపీఐ గాజువాక నియోజక వర్గం సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం గాజువాక కాకతీయ కూడలిలో సీపీఐ శ్రేణులు బోగి మంటల్లో జీ ఓ నెంబర్ ు1 ప్రతులను దగ్ధం చేసారు. అనంతరం గాజువాక నియోజక వర్గం సీపీఐ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తూ, ప్రజా ఉద్యమాలను అణచి వేయడానికి పూను కోవడం అమానుషం అని అన్నారు. సభలు, సమావేశాలు జరుప కూడదని, ఎలాంటి ప్రదర్శనలకు అనుమతి లేదని, జీ. ఓ నెంబర్ 1 ను తీసుకు రావడం చట్ట విరుద్ధ మన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఉద్యమ కారులను అణచి వేయాలనే రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ప్రజాస్వామిక వాదులంతా ఖండించాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమం లో సీపీఐ నాయకులు పల్లేటీ పోలయ్య, జి.ఆనంద్, ఏళ్ళేటీ శ్రీనివాసరావు, కె.అచ్యుత రావు, అప్పారి విష్ణు మూర్తి, పోతయ్యా , సోమేష్ , పి.దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు స్థలాలు కేటాయించాలి

విశాలాంధ్ర - హుకుంపేట : మండల కేంద్రంలో శనివారం గిరిజన సంఘం, వైఎస్ఆర్ సీపీ, టిడిపి సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, టిడిపి పార్టీ నాయకులు, ఆయా పంచాయతీలకు చెందిన యువత కలిసి గిరిజన సంఘం కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో గిరిజనులకు షాపులు కట్టుకోవడానికి రోడ్డు ప్రక్కల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎక్కడో నుండి వలస వచ్చిన గిరిజనేతరులు గిరిజనులకు కవచంగా ఉన్న 1/70 చట్టంకు వ్యతిరేకంగా ఇల్లు, షాపులు కట్టు కుంటున్నారని మండిపడ్డారు. రెవెన్యూ శాఖ ,అధికార యంత్రాంగం చూస్తూ, ఊరు కుంటుందే తప్ప, అక్రమ నిర్మాణాలు కూల్చ లేకపోతుందని, ఇప్పటికైనా తక్షణమే కూల్చాలని, మండల కేంద్రంలో గిరిజనులకు షాపులు నిర్మాణానికి స్థలాలు ఇవ్వాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రేగం మత్స్యలింగం, మాజీ జడ్పీటీసీ కొర్ర కాసులమ్మ,వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు, తడిగిరి సర్పంచ్, పెనుమల రంజిత్ కుమార్, గత్తు పంచాయితీ సర్పంచ్ పాడి పోతురాజు, వైఎస్ఆర్ సిపి యువజన విభాగం కార్యదర్శి నైని సత్తిబాబు, వైఎస్ ఆర్ మండల గౌరవ అధ్యక్షులు గడ్డ చిన్న సత్యం, వైయస్సార్ సిపి నాయకులు దూసూరు వెంకట రావు,సీపీఎం పార్టీ మండల. కార్యదర్శి వలసనైని లక్ష్మణ్ రావు, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు కిల్లో రామారావు,టీడీపీ నాయకులు పాడి వెంకట్, పాంగి కృష్ణా రావు,గిరిజన సంఘం మండల కార్యదర్శి టి కృష్ణా రావు, చిట్టిబాబు, కైలాష్, చంద్రబాబు, లక్ష్మణ్, మల్లన్న, నాని, రామారావు, చిట్టిబాబు, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ : వైస్ ఎంపీపీ పాండ్రంగి శ్రీను

విశాలాంధ్ర - ఆనందపురం : యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి మంచిదని ఆనందపురం మండల ఉపాధ్యక్షులు పాం డ్రంకి శ్రీను పేర్కొన్నారు. శనివారం గిడిజాల పంచాయితీ దిబ్బడి పాలెం గ్రామంలో తన సొంత నిధులతో లక్ష యాభై వేలు రూపాయలు ఖర్చు చేసి క్రీడా మైదానాన్ని తయారు చేశారు. ఈ మైదానంలో క్రికెట్ పోటీలను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా యువకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరిక మానసిక ఆరోగ్యం కలుగుతుందన్నారు. విద్యార్థి దశలో విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకో వాలన్నారు. యువత క్రీడల్లో రాణిస్తే ఆరోగ్యంతో పాటు ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి పనులపై దృష్టి పెట్టాలన్నారు. క్రీడల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ సందర్భంగా సంక్రాంతి సందర్భంగా అందరికి శు భాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్‌సిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు కోరాడ ముసలి నాయుడు, సర్పంచ్ శినగం అప్పలరాజు, గ్రామ నాయకులు యువకులు పాల్గొన్నారు.

జీఓ 1 ను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

యలమంచిలి/రాంబిల్లి : యలమంచిలి, రాంబిల్లి మండలాలలో టిడిపి నియోజకవర్గ, మున్సిపాలిటీ, మండల స్థాయి నాయకులు పార్టీ అధిష్టానం పిలుపు మేరకు వైసీపీ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు సభలూ, సమావేశాల నిర్వహణను అడ్డుకునేందుకు వీలుగా, ఎప్పుడో విడుదల చేసిన బ్రిటిష్ కాలం నాటి జీవో నెంబర్ ఒకటిని దానికి నిరసనగా శనివారం నాడు జీవో నెంబర్ ఒకటి కాపీని భోగి మంటల్లో కాల్చారు. ఈ సందర్భంగా రాంబిల్లి మండ లాధ్యక్షులు వసంతవాడ దిన్‌బాబు మాట్లాడుతూ చంద్రబాబు సభలకు వస్తున్న జనాన్ని చూసి తట్టుకోలేక వైసీపీ ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ ఒకటిని భోగిమంటల్లో కాల్చి దగ్ధం చేయడం జరిగిందని, ఈ విధంగానే వైసీపీ ప్రభుత్వాన్ని కూడా తొందరలోనే భోగిమంటల్లో వేసే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు. సైకో పోవాలి- సైకిల్ రావాలి అని ప్రజలంతా కోరుకుంటున్నారని రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ విజయం తధ్యం అని టీడీపీ నాయకులు అన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు, భోగి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణను సరెండర్ చేయాలి

విశాలాంధ్ర - పాడేరు : పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణను ను సరెండర్ చేయాలని, ఐటీడీఏ గేట్ ముందు రిలే నిరాహార దీక్ష 27వ రోజుకు చేరుకుంది. పండగ సైతం రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్న సందర్భంగా కన్వీనర్ కూడ రాధాకృష్ణ, కో కన్వీనర్ ప్రభుదాస్ మాట్లాడుతూ పండగ సైతం నిరాహార దీక్షలు సాగుతుందని తాము చేస్తున్న పోరాటానికి న్యాయం జరిగేంత వరకు ఉద్యమం ఆపేది లేదని అన్నారు. విద్యార్థుల వరస మరణాలు పొందుతున్న, విద్యార్థుల మరణాలు అరికట్టేందుకు అధికారులు రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని, గిరిజన విద్యార్థులు చనిపోతే మాకెందుకులే అన్నంత ధీమాగా వ్యవహరిస్తున్నారని, తక్షణమే ప్రభుత్వం స్పందించి విద్యార్థుల మరణాలు అరికట్టేందుకు గిరిజన విద్యార్థుల వరస మరణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని అన్నారు. విద్యార్థుల మరణాలు అరికట్టేందుకు తక్షణమే హెల్త్ అసిస్టెంట్ ఆశ్రమంలో నియమించాలని, గిరిజన ఆశ్రమ విద్యార్థులు మరణాలు అరికట్టేందుకు శాశ్వత పరిష్కార మార్గం చూపాలని, ప్రజా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని, గిరిజన విద్యార్థులు రెండు నెలల వ్యవధి కాలంలోనే ఆరుగురు విద్యార్థులు మరణించిన, అధికారులకు ప్రభుత్వానికి చలనం లేదని, గిరిజనులు, గిరిజన ఉద్యోగులు, గిరిజన ప్రజా ప్రతినిధులు గౌరవం లేని పాడేరు ఐటీడీఏ పిఓను తక్షణమే సరెండర్ చేయాలనితెలిపారు.బాధ్యులు ఎంతటి వారైనా కఠినంగా చర్యలు తీసుకోవాలని, పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణను రక్షించడం కోసం, అమాయక ఉద్యోగులను బలి చేయడం సరికాదని వారి సస్పెండ్ తక్షణమే ఎత్తివేయాలని, పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ వేధింపులే కారణంగానే పెదబయలు తహసిల్దారు మృతి చెందారని, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అదే విధంగా గిరిజన ప్రాంతంలో విద్యార్థుల వరస మరణాలపై హైకోర్టు సెట్టింగ్ జడ్జితో విచారణ నిర్వహించాలని అన్నారు. విద్యార్థుల తల్లితండ్రులు, విద్యార్థి, సంఘాలు ప్రజా సంఘాల మీడియా ప్రతినిధులను గిరిజన విద్యాసంస్థల్లో ప్రవేశాన్ని నిరాకరిస్తూ గిరిజన సంక్షేమ ముఖ్య కార్యదర్శి జారీ చేసిన సర్కులర్ తక్షణమే రద్దు చేయాలని, ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, పాడేరు ఐటిడిఎ పిఓ రోణంకి గోపాలకృష్ణను సరెండర్ చేసేంత వరకు ఉద్యమం ఆపేది లేదని, అన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే, ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల వేదిక కన్వీనర్ కూడ రాధాకృష్ణ, కో కన్వీనర్ ప్రభుదాస్, నాయకులు చిన్నరావు, బత్తిరి నరేష్, కంబిడి లతకుమారి, దితరులు పాల్గొన్నారు.

పల్లకీ మోయడానికి పవన్ కళ్యాణ్ ఆరాటం : ఎమ్మెల్యే అదీప్‌రాజ్

విశాలాంధ్ర - పెందుర్తి : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చంద్రబాబు పల్లకి మోయడానికి ఆరాట పడుతున్నారని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఆక్షేపించారు. రాంపురం వైసీపీ కార్యాలయంలో శనివారం ఉదయం జర్నలిస్టులకు ఆయన సంక్రాంతి కానుకలు అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో చిరంజీవి ఇప్పుడు పవన్ కళ్యాణ్ పార్టీలు పెట్టిన ప్పటికీ అధికారాన్ని సొంతం చేసుకోలేకపోయారని, జగన్మోహన్‌రెడ్డి పార్టీ పెట్టి అతిరధ మహారధులను ఎదిరించి అధికారంలోకి వచ్చారని స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ అనునిత్యం జగన్మోహన్ రెడ్డిని విమర్శిస్తూ, యువతను పెడదారి పట్టిస్తున్నారని విమర్శించారు. జగన్ పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, 2024లో మళ్లీ అధికారంలోకి వస్తామని తెలిపారు.

కొత్త ఆలోచనలకు నాంది పలకడమే భోగి

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు : కొత్త ఆలోచనలకు నాంది పలకడమే భోగి పండుగ ప్రధానమైన ఉద్దేశమని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర గారు అన్నారు. మనలో ఉన్న ప్రతికూలతలను విడిచిపెట్టి నూతన ఉత్సాహంతో కొత్త అధ్యాయానికి తెర తీయాలన్నది ఈ పండుగ ముఖ్య ఉద్దేశమని అని చెప్పారు. ముఖ్యంగా అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు తెచ్చేది మన ఈ తెలుగు పండుగ భోగి సంక్రాంతి కనుమ అని చెప్పారు. ముంచంగిపుట్టు మండల మండల కేంద్రంలో వారి స్వగృహం కుటుంబ సభ్యులు స్నేహితులతో శనివారం పెద్ద ఎత్తున భోగి మంటలు వేసి సరదాగా కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు బంధువులతో కలిసి నృత్యాలు ఆడారు. ఆంధ్రప్రదేశ్ అన్ని విధాలుగా ప్రగతి పథంలోకి దూసుకెళ్తుందని గతంలో పడిన కోవిడ్ ఇబ్బందులు, ఆర్థిక సమస్యలను తొలగిపోయి ఈ భోగి సంక్రాంతి నుంచి రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆమె తెలిపారు. దేశంలోనే అగ్రస్థానంలో ఆంధ్ర ప్రదేశ్ నిలిచేలా ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న గౌరవ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి ప్రజలందరి మద్దతు ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బి.దామోదరం పి.పులిరాజు అభిమానులు పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర - పాయకరావుపేట : శ్రీసాయి శ్యామల తుని, పాయకరావుపేట తాపీ పనివారుల సంఘం అధ్యక్షుడు మజ్జూరి నారాయణరావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పేదలకు, తాపీ పనివారులకు దుస్తులు పంపిణీ చేశారు. ప్రతీ ఏటా సంక్రాంతిని పురస్కరించుకొని దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు మజ్జూరి నారాయణరావు తెలిపారు.

అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - సింహచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామివారు కొలువై ఉన్న సింహాద్రిపై సంక్రాతి సంబరాలు అంబరాన్ని అంటాయి. తొలి రోజు అయిన భోగి పండుగలో విశాఖ శారద పీఠాదిపతి స్వరూపా నందేంద్ర సరస్వతి పాల్గొని భక్తులకు, ప్రజలకు అభినందనలు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు సంక్రాతి సంబరాలను చూడటానికి విచ్చేసారు. భోగి మంటను అంటించి సంబరాలను స్వామిజి ప్రారంబించారు. గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించే తరహాలో దేవస్థానం అధికారులు సింహగిరి వీథులను అలంకరించారు. ఒకవైపు గోసంతతి, మరోవైపు విశేషపంటలు, ఎండుగడ్డి మేటలు, ఎడ్లబళ్ళు, తప్పెటగుళ్ల కోలాహలం, గంగిరెద్దుల విన్యాసాలు, కొమ్మదాసరుల చమత్కారాలు, రంగవల్లుల వరుసలతో సింహగిరి శోభాయమానంగా దర్శనమిచ్చింది. గోవులు, ఎద్దులు, ఎడ్లబండ్లు, ధాన్యపురాసులు, పూరి గుడిసెలు, కోళ్ళు మొదలగునవి పల్లెవాతా వరణంను తలపించేలా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం మన ధర్మమని స్వామిజి అన్నారు. రాష్ట్రం, దేశం, పచ్చగా ఉండాలని స్వామివారిని కోరుకుంటున్నాం అయన అన్నారు. తెలుగువాళ్ళకు సంక్రాంతి కి ఉన్న ప్రాముఖ్యతే వేరు అని అన్నారు. సంక్రాంతికి సింహాచలం దేవస్థానం వారు పిండివంటలు బూరెలు, పొంగలి,పులిహోరను పంచిపెట్టారు. సంక్రాంతి కి వండే పిండివంటలు కు ఉండే ప్రత్యేకతే వేరు. ఇది కొన్ని ప్రాంతాలలో మూడు రోజులు (భోగి, మకర సంక్రమణం, కనుమ) ఇతర ప్రాంతాలలో నాలుగు రోజులు (నాలుగోరోజు ముక్కనుమ) జరుపతారు కావున దీన్ని పెద్ద పండుగ అంటారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా దేవస్థానం అదికారులు, పోలీసులు భద్రతా ఏర్పాట్ల చేశారు. చుట్టు ప్రక్కల గ్రామాల రైతులు తమ తొలిపంట చేతికొచ్చిన ఆనందంలో రైతులు కొంత పంటను సింహాద్రి అప్పన్నకు సమర్పించారు.

డయాలసిస్ రోగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ

విశాలాంధ్ర - పాయకరావుపేట : జీసీఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిడ్నీలు పాడై డయాలసిస్ చేయించుకుంటున్న రోగులకు సుమారు వెయ్యి రూపాయలు విలువైన నిత్యావసర వస్తువులు, దుప్పట్లు, పండ్లు 100 మందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీసీఎం ఫౌండర్ జి.ప్రవీణ్ రత్నకుమార్ మాట్లా డుతూ గత 15 ఏళ్లుగా ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వితంతు వులు, వికలాంగులు, పేదలకు నెలకు రెండు పర్యాయాలు నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఉచిత వైద్య శిబిరాలు, తల్లి దండ్రులు లేని పిల్లలకు విద్యా బోధనలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ డైరక్టర్లు ఇందిరాదేవి, నరసాల లక్ష్మి, వాయిస్ ఆఫ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు శాంతిరాజు, ఎస్.మేరి తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు బోనస్‌లు పంపిణీ

విశాలాంధ్ర - నాతవరం : హెరిటేజ్ డెయిరీ కోటనందూరు ప్లాంట్ పరిధిలో రైతులకు సంక్రాంతి బోనస్ కిందరూ.78 లక్షలు పంపిణీ చేయడం జరిగిందని హెరిటేజ్ మేనేజర్ ఆర్‌వై.నాయుడు తెలిపారు. మండల కేంద్రమైన నాతవరంలో 80 మంది రైతులకు 80వేల బోనస్‌తో పాటు క్యాన్‌లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. హెరిటేజ్ పాడి రైతులకు ప్రమాద బీమాతో పాటు సాధారణ బీమా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు పాల్గొన్నారు.

సంస్కృతి ముందు తరాలకు అందించాలి : ఎమ్మెల్యే గణబాబు

విశాలాంధ్ర - మల్కాపురం : సంస్కృతి ముందు తరాలకు అందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) అన్నారు. స్థానిక సింహాచలంలో ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ ప్రతినిధి మరియప్పన్ శివకుమార్ మరియు విమల దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన గోదాదేవి నృత్య ప్రదర్శనను ఆయన ప్రారంభిస్తూ - భారతీయ పండగలలో ఆధ్యాత్మికత, ఆరోగ్యం, ఆత్మీయ బంధాలు పెనవేసుకు ఉన్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ వీటిని అర్ధం చేసుకొని సంస్కృతిని సుసంపన్నం చేయాలని అన్నారు. అనంతరం గోదాదేవి నృత్య ప్రదర్శనను కృష్ణ నృత్య భారతి సంస్థకు చెందిన చిన్నారులు ప్రదర్శించారు. వీణా వాయిద్యాన్ని రోజా రాణి హృద్యంగా వినిపించారు. పాశురాలను ప్రముఖ సంగీత ఉపాధ్యాయురాలు రాధ ఆలపించారు. గోదాదేవి ఫాన్సీ డ్రెస్సు పోటీని కూడా నిర్వహించారు. ఈ అంశాలలో అనేకమంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ బి.వి. రామలింగేశ్వరరావు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. గణబాబు చేతుల మీదుగా పోటీలలోని విజేతలకు, నృత్య ప్రదర్శన చేసిన వారికి బహుమతులను అందించారు. ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన మరియప్పన్ శివకుమార్‌ను గణబాబు ప్రత్యేకంగా అభినందించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే ఫాల్గుణ

విశాలాంధ్ర - హుకుంపేట : అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు, వృద్ధులకు నూతన పించను పెంపు, కొత్త పింఛను మంజురు కావడంతో గిరిజనులకు ముందుగానే సంక్రాంతి పండగ వచ్చిందని జగనన్న పాలనలో ప్రతీ పేదవాడి ఇంట సంక్షేమ పథకాల పండగేనని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కరకరవలస, చీకటిపుట్టు, జువిపాడుతోక వలస గ్రామల్లో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ నేపథ్యంలో సంక్రాంతి పండగా. కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని గత్తుం పంచాయితీ గడపగడప కార్యక్రమంలో సందర్భంగా గిరిజనులు గిరిజన సాంప్రదాయ డప్పు వాయిద్యాలతో .దింసా నృత్యాలతో స్వాగతం పలికారు. 145 గడపలకు వెళ్లి ముందుగా భోగి సుభాకాంక్షలు తెలిపుతు. సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందన్నారు. గిరిజనుల కష్ట సుఖాల్లో అన్ని వేళల అండగా ఉంటానని అన్నారు. సంక్రాంతి పండగను పురాస్కారించుకుని చిన్న, పెద్ద వృద్ధులు ఆనందంగా జరుపుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కూడా రాజుబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు విశేశ్వర్‌రావు, సర్పంచ్ పాడి పోతురాజు, ఎంపీటీసీ కొండమ్మ, హుకుంపేట సర్పంచ్ వెంకట పూర్ణిమ, స్థానిక వైఎస్ఆర్‌సిపి నాయకులు ఎం.శోభన్ భీమ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నియంతృత్వ, నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి

తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు.

విశాలాంధ్ర - చింతపల్లి : నియంతృత్వ నిరంకుశ పాలన సాగిస్తున్న వైకాపాకు రానున్న సార్వత్రిక ఎన్నికలలో చరమగీతం పాడాలని తెదేపా మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు అన్నారు. తెదేపా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులతో కలిసి ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను చేస్తున్న నియంతృత్వ, నిరంకుశ పాలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నవరత్నాల పేరుతో సంక్షేమం అంటూ అభివృద్ధిని గాలికి వదిలేసారు అన్నారు. బటన్ నొక్కి నేరుగా ప్రజలకు సొమ్ము జమ చేస్తున్నామని చెప్పుకుంటున్న వైకాపా ప్రజా ప్రతినిధులు రాష్ట్రానికి చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. ధరలను పెంచుకుంటూ పోతూ పేద, మధ్యతరగతి ప్రజల బ్రతుకులు భారంగా సాగేలా చేశారన్నారు. వైకాపా నిర్ణయాలతో ఆ పార్టీ ప్రజాప్రతినిధులే విసుగెత్తిపోయారని, ఈ ప్రభుత్వంలో సర్పంచులకు నిధులు లేక ఉత్సవ విగ్రహాల్లా ఉన్నారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం అంటూ డబ్బులు జమ చేశామని చెప్పుకునే ఈ పాలకులు అభివృద్ధి విషయంలో చేసింది ఏమిటో చెప్పాలని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కోదండరామ స్వామి వారికి మకర తోరణం బహుకరణ

విశాలాంధ్ర - రాంబిల్లి/మునగపాక : మునగపాకలో శ్రీ కోదండరామ స్వామి వారికి శనివారం రాంబిల్లి టీడీపీ మండలాధ్యక్షులు వసంతవాడ దిన్ బాబు ఇత్తడి మకర తోరణం బహుకరించారు. సుమారు రూ.45 వేల విలువ కలిగిన ఇత్తడి మకర తోరణాన్ని దిన్ బాబు దంపతులు స్వామివారికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో అకలంక రామానుజాచార్యులు, నందివెలుగు బాలాజీ శిష్యులు స్వామివారికి ఆగమ శాస్త్ర ప్రకారం పంచామృతాలతో అభిషేకించి మకర తోరణం అలంకరించారు. ఈ కార్యక్రమంలో వసంతవాడ రాజబాబు,రామగిరి సర్పంచ్ శివ తాతారావు, చిన్నోడు సూరిబాబు, పాల్గొన్నారు.

శెట్టిపాలెంలో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర - మాకవరపాలెం : మాకవరపాలెం మండలం శెట్టిపాలెం, వెంకన్నపాలెం గ్రామంలో సర్పంచ్ అల్లు రామునాయుడు సొంత నిధులతో భోగి సందర్భంగా ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న యువతులకు మొదటి, రెండవ, మూడవ బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కె.గంగరాజుమాస్టార్, నూకరాజు మాస్టర్, కె.అచ్చియ్యనాయుడు, కొంచా ఈశ్వరరావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

అనకాపల్లి నుంచే పోటీ చేసే ధైర్యం మంత్రి అమర్నాథ్‌కు ఉందా..?

విశాలాంధ్ర - అనకాపల్లి : వచ్చే ఎన్నికల్లో అనకాపల్లి నుంచే పోటీ చేస్తాను అని చెప్పే ధైర్యం మంత్రి అమర్నాథ్ కు ఉందా అని జనసేన అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ పరుచూరి భాస్కరరావు స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జరిగిన జనసేన యువశక్తి కార్యక్రమం విజయవంతం కావడంతో వైసిపి నాయకులు ముఖ్యంగా మంత్రి అమర్ తమ పార్టీ అధినాయకుడు పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తున్నారని అన్నారు. చిరంజీవి సినిమా రంగములో రాకముందే తన తాత గుడివాడ అప్పన్నరాజకీయం చేశారని చెప్పడు విడ్డూరంగా ఉందన్నారు. గడిచిన ఎన్నికల్లో ఇవే తన చివరి ఎన్నికలని గెలిపించాలని ప్రాధేయపడి ఇప్పుడు ప్రజల్ని పట్టించు కోకుండా తిరుగుతున్నాడని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ నారావారి నా రాలని, ఆయన రక్తం వసువుగా ఉంటుందని ఆరోపణలు చేస్తున్న అమర్ టిడిపి కార్పోరేటర్ గా గెలిచినప్పుడు కూడా నారావారి నరాలు రక్తం పసుపు రంగు లో మారి పోయిందా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో నువ్వు చేసిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేసే దమ్ము ఉందా అని మాట్లాడితే పవన్ కళ్యాణ్ ప్యాకేజీ స్టార్ అంటూ విమర్శించే అమర్ ఏఏ పార్టీల దగ్గర ఎంతెంత ప్యాకేజీ తీసుకుంటున్నారు వివరాలు చెప్పమంటారా అని అన్నారు. పవన్ కళ్యాణ్‌కు భార్యల పేర్లు తెలియని విమర్శిస్తున్న అమర్ తాను హైదరాబాద్ మాల్స్‌లో, స్థానికంగా వెలగబట్టే అక్రమ సంబంధాల పేర్లను చెప్పగలవా అని ప్రశ్నించారు. అనకాపల్లి చరిత్రలోనే ఒకే చోట 450 ఎకరాల కొనుగోలు చేసిన చరిత్ర మంత్రి అమరకే దక్కుతుందన్నారు. ఆ స్థలంలో సుమారు 75 ఎకరాల ప్రభుత్వం కూడా కబ్జా చేసారనే ఆరోపణలు ఉన్నాయని అన్నారు. ఉత్తరాంధ్ర సర్వ నాశనం కావడానికి ఒక వైపు అమర్ కుటుంబము మరోవైపు మంత్రి ధర్మాన కుటుంబము ప్రధాన కారణమని ఆరోపించారు, ధర్మానప్రసాదరావుని ఎగస్ట్రా జోకర్ గా అభివర్ణించారు. అమర్ మంత్రి అయిన తర్వాత 1500 కోట్లు అవినీతి సొమ్ము సంపాదించాలని ఆరోపించారు. ఐదుగురు వ్యక్తులను కమిషన్ ఏజెంట్లుగా నిర్మించుకొని వసూళ్లకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఇకపై పవన్ కళ్యాణ్ పై విమర్శ చేస్తే ధర్నాలు ఆందోళనలు మంత్రి అమర్నాథ్ దిష్టిబొమ్మ దగ్ధం వంటి కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పరుచూరి భాస్కర్ రావు పిలుపునిచ్చారు.

మాజీ మంత్రి బండారు ఇంట భోగి సంబరాలు

జీవో నెంబర్ వన్ కాపీని భోగిమంటల్లో వేసిన బండారు

విశాలాంధ్ర - పరవాడ : సంక్రాంతి పండగను పురస్కరించుకొని వెన్నెలపాలెంలో మాజీ బండారు సత్యనారాయణమూర్తి ఇంటి వద్ద టీడీపీ శ్రేణులు శనివారం భోగి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేసి ప్లకార్డులు, జీవో నెంబర్ 1 కాపీలను భోగి మంటల్లో దగ్ధం చేశారు. అనంతరం బండారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా బ్రిటిష్ కాలం నాటి జీవోలను తీసుకొచ్చి ఎమర్జెన్సీని తలపించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని దయ్య బట్టారు. ప్రతిపక్షాలు, ఉద్యమ కారులు, ప్రజాసంఘాల హక్కులను కాలరాసే దుర్మార్గపు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని సాగనంపాలని పిలుపు నిచ్చారు. ఈ ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గం ప్రజలు సుఖ సంతోషాలతో లేరని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, మహిళా అధ్యక్షురాలు పైల వరలక్ష్మి, గ్రామ కమిటీ అధ్యక్షుడు గొంప మారునాయుడు, స్థానిక నాయకులు బండారు వీరు నాయుడు, పైల రమణాజీ, పైల ప్రసాద్, లోకిరెడ్డి సన్యాసి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల : గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు జి.ఓ.నెం1కు వ్యతిరేకంగా వాటి ప్రతులను భోగి మంటల్లో వేసి దహనం చేస్తూ సైకో పోవాలి,సైకిల్ రావలని నినాదాలు చేస్తూ,స్థానిక ఎం.పి.పి.కొర్ర పద్మ మాట్లాడుతూ ఉద్యోగుల కష్టాన్ని కూడా వాడుకుంటూ, ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు. మరియు సంక్రాంతి పండుగ కూడా సంతోషంగా జరుపుకోలేక పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో, మండల తెలుగుదేశం పార్టీప్రధాన కార్యదర్శి కిముడు కళ్యాణం, యూత్ నాయకులు కె.కొండబాబు,సీనియర్ నాయకుడు వంతల గణపతి, మండల కార్యవర్గ సభ్యులురీమలి కొండబాబు, మహిళలు పాల్గొన్నారు.

పాయకరావుపేట : ప్రజాస్వామిక హక్కులను కాలరాసే జీవో నెంబరు 1 ప్రతులను టీడీపీ నాయకులు భోగి మంటల్లో వేసి దహనం చేశారు. పార్లమెంటు చేసిన చట్టాలను సమీక్షించే అధికారం సుప్రీంకోర్టుకు లేదనడం న్యాయ వ్యవస్థను కించపరచడమేనని నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, లెక్కల గోవిందునాయుడు, పల్లా విలియంకేరి, సూరా సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

విశాలాంధ్ర - ఆనందపురం : వెల్లంకి గ్రామంలో ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, వెల్లంకి గ్రామం లో బిజెపి కిసాన్ మోర్చా ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ చేతులు మీదుగా శనివారం ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి కానుక గా ప్రతి కుటుంబానికి కట్టెల పొయ్యి ఉండకుండా,గ్యాస్ పొయ్యి ఉండాలని, ప్రధాన మంత్రి ఉజ్వల గ్యాస్ ఉచిత పథకం ఉద్దేశమని కిసాన్ మోర్చ ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శుభ బలరాం చారిటబుల్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు పి.జానికేశ్వర రావు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు అన్నీ గ్రామ పంచాయతీ ల వారిగా నిరుపేదలకు,ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా పంపిణీ చేయడం చాలా శుభ పరిణామం అని అన్నారు. వెల్లంకి బూత్ స్థాయి అధ్యక్షులు పి.సాయి రమేష్ మాట్లాడుతూ ఆనందపురం మండలంలో నిరుపేద కుటుంబాలకు 800 పైగా కుటుంబాలు అప్లై చేశారని భీమిలి రూరల్, పద్మనాభం మండలం లో ఈ మూడు మండలాల్లో 1000 పైగా అప్లై చేసిన వారందరికీ ప్రధాన మంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్ మంజూరు చేయడం జరిగిందని మాట్లాడారు. ఈ సందర్భంగా సంక్రాంతి సందర్భంగా ఇండియన్ గ్యాస్ డీలర్ ఏ.వి. సుబ్బారాజు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శుభ బలరాం చారిటబుల్ సేవా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి, పి.బాల గోవింద రావు మెండే శంకర, గొలగాని శ్రీను, కె.వెంకట రమణ, పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - సీలేరు : సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు, పేకాటలు ఆడవద్దని, మానసిక, శారీరక ఉత్సాహాన్ని అందించే వాలీబాల్, క్రికెట్ ఇతర సంప్ర దాయక క్రీడలను ఆడాలని జికెవీధి సిఐ అశోక్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా యువతకు వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పండుగను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలన్నారు. పేకాట, కోడిపందాలు నిర్వహించినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పేకాట కోడిపందాలు వంటివి ఆడి చాలా మంది తమకున్న ఆస్తులు, కోళ్లు, మేకలను అమ్ముకుంటున్నారని, ఎవరూ జూదం జోలికి వెళ్లవద్దని హెచ్చరించారు. కోడిపందాలు పేకాట ఆడే వారిపై, స్థావరాలపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వవద్దన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజానీకానికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జికెవీధి ఎస్సై అప్పలసూరి, తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి వేడుక మాకు లేదా? జీతాలు ఇవ్వండి మహాప్రభో

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : సంక్రాంతి వేడుక మాకు లేదా? జీతాలు ఇవ్వండి మహాప్రభో పండుగపూట పస్తులేనా.? అంటూ మండలంలోని పాఠశాలలో విధులు నిర్వహించే సానిటేషన్ ఆయాలు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేకపల్లిలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలలుగా మాకు జీతాలు రావడం లేదని పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నామని, పండుగ పూట పస్తులేనా అంటూ వారు వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం మా మొర ఆలకించి మాకు జీతాలు ఇవ్వండి మహాప్రభో అంటూ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కారం రంగమ్మ షోడే వరలక్ష్మి, కారం నాగమణి కురసం లాలమ్మ నాగుల కమల తదితరులు పాల్గొన్నారు.

పండుగల్లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే ఉపేక్షించం

విశాలాంధ్ర - మాకవరపాలెం : సంక్రాంతి పండుగల నేపథ్యంలో గ్రామాల్లో కోడిపందాలు, పేకాట తదితర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు హెచ్చరించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగలు, తీర్థాల సందర్భంగా గ్రామాల్లో కోడిపందాలు, పేకాట, జూదాలు వంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలకు నిర్వహిస్తే ఊరుకునేది లేదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని, ఫిర్యాదు చేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

నవోదయ విశ్వవిద్యాలయంలో ఆరవ తరగతి కి దరఖాస్తులు స్వీకరణ

విశాలాంధ్ర : మారేడుమిల్లి/ రంపచోడవరం : అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలోని ఐదవ తరగతి పాసై ఆరవ తరగతిలో జాయిన్ అవ్వడానికి అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడు చున్నావని, రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనూరే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించబడుతున్న నవోదయ విశ్వవిద్యాలయంలో ఆరో తరగతిలో జాయిన్ అవ్వడానికి ఈనెల 31 తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించబడినని, అదేవిధంగా 29 ఏప్రిల్ 2023 నా రంపచోడవరం, కూనవరం, ఎటపాక మండల కేంద్రాలలో అర్హత పరీక్ష ఉంటుందని, నాలుగో తరగతి ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదువుకున్న అభ్యర్థులు అర్హులని ఆయన అన్నారు . 2022- 2023 సంవత్సరంలో ఐదవ తరగతి పాసైన ఉండాలని, నవోదయలో ఆరవ తరగతిలో జాయిన్ అయ్యే అభ్యర్థులు 1 మే 2011 నుండి 30 మే 2013 సంవత్స రంలో జన్మించి ఉండాలని, ఆసక్తిగల అభ్యర్థులు ఈ క్రింది తెలియపరిచిన వెబ్ సైట్ లో ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చని. (%Www.navo-daya.gov.in%) సంప్రదించవలసిన నెంబర్లు 7668654709, 970582243, 6300624049, 99489 99589. అదే విధంగా నవోదయ దరఖాస్తుల ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పిఓ, ఏపీవో జనరల్ సిహెచ్ శ్రీనివాసరావుకు ఆదేశించారు.

పాలవలసలో సంక్రాంతి క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర - భీమిలి : ఆనందపురం మండలం పాలవలస గ్రామ పంచాయతీలో క్రికెట్ పోటీలు అంగరంగ వైభవంగా కన్నులు పండుగ నిర్వహించే ఈ క్రికెట్ పోటీలకు క్రీడాకారులు మంచి ఆసక్తి చూపుతున్నారు. ప్రతి ఏడాది సంక్రాంతి రెండు రోజులు నిర్వహించే ఈ పోటీలకు స్థానిక నాయకులు ఆర్థిక సహాయం అందిస్తారు. ఇందులో గెలిచిన వారికి విన్నర్స్, రన్నర్స్ విజేతలకు ట్రోఫీతో పాటు నగదు బహుమతి అందజేస్తారు, ఈ కార్యక్రమంలో భీమిలి మార్కెటింగ్ వ్యవసాయ డైరెక్టర్ రౌతు శ్రీను, పాలవలస రమేష్, భూర్లే గణపతి, నిమ్మల శ్రీను, బివిస్ నాయుడు, జి. సురేష్, నిమ్మల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పండుగ సందర్భంగా క్లియర్ ట్రిప్ వృద్ధి

విశాలాంధ్ర - విశాఖసిటీ : సంక్రాంతి పండుగ వేళ, భారతదేశంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఓటీఏ ప్లాట్‌ఫామ్‌లలో ఒకటైన, క్లియర్‌ట్రిప్ విమాన బుకింగ్స్ పరంగా అత్యధిక వృద్ధిని జనవరి 2023లో విశాఖపట్నం నగరం చూసింది. దక్షిణ భారతదేశంలో అత్యధిక టిక్కెట్ల బుకింగ్స్ ఈ నగరానికి జరిగాయని క్లియర్‌ట్రిప్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ప్రహ్లాద్ కృష్ణమూర్తి తెలిపారు. ఆఫ్ సీజన్‌గా భావించే నవంబర్ 2022తో పోలిస్తే బెంగళూరు నుంచి విశాఖపట్నంకు ఈ టిక్కెట్ల బుకింగ్‌పరంగా 130 శాతం వృద్ధి కనిపించిందన్నారు. ఇదే రీతిలో న్యూఢిల్లీ నుంచి విశాఖపట్నంకు టిక్కెట్ల బుకింగ్ పరంగా 87శాతం వృద్ధి నమోదైతే , కోల్‌కతా నుంచి 48శాతం మరియు చెన్నై నుంచి 33 శాతం వృద్ధి బుకింగ్స్ పరంగా కనిపించిందన్నారు. ప్రయాణికులకి అత్యంత సౌకర్య వంతమైన ప్రయాణాలను ప్రణాళిక చేసుకోవడానికి సహాయపడే ఓ వేదికను అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

యువతకు క్రికెట్ బ్యాట్లు అందజేత

విశాలాంధ్ర - పరవాడ : మండలంలోని రావాడ పంచాయతి బొట్టవానిపాలెం యువతకు మండల టీడీపీ అధ్యక్షుడు వియ్యపు చిన్నా ఆర్థిక సాయంతో క్రికెట్ బ్యాట్‌లు అందజేసారు. శనివారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సారి పల్లి జోగినాయుడు, వైస్ సర్పంచ్ కావలి అప్పలరాజు చేతులు మీదుగా వాటిని అందజేసారు. యువత క్రీడలపై ఆసక్తి చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాలపు రమణ,బొట్ట నూకరాజు, కారుకొండ నరేష్, కారుకొండ పూర్ణా, కారుకొండ మహేష్, మొల్లి బాలాజీ, పిల్లా పరమేష్, జోగ వెంకటేష్, కారుకొండ అశోక్, శీరా అనిల్, జోగా శ్రీ హరి, కరక సాయి కుమార్ పాల్గొన్నారు.

భోగభాగ్యాల భోగి, సంక్రాంతి, కనుమలను సంతోషభరిత వాతావరణంలో జరుపుకోవాలి

విశాలాంధ్ర - చింతపల్లి : భోగ భాగ్యాల భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాలను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించుకోవాలని చింతపల్లి మండల వాలంటీర్ల సంఘ అధ్యక్షుడు వేముల పూడి పరమేష్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఏడాదికోమారు నూతన సంవత్సరంలో మొట్టమొదటి పర్వదినంగా వరుసగా వచ్చే భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాలను ప్రతి ఇంట భోగభాగ్యాలతో ఉత్సాహ భరిత వాతా వరణం లో నిర్వహించుకుని ప్రతి ఇంట ఆనందోత్సాహాలు వెల్లివిరియాలని కోరుకుంటూ ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

కోదండరామస్వామిని దర్శించుకున్న దిన్ బాబు

విశాలాంధ్ర - మునగపాక : మునగపాక మండలం రామగిరి గ్రామంలో కలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ కోదండరామస్వామి ఆలయం మకర తోరణంను రాంబిల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వసంతవాడ దిన్ బాబు దంపతులు స్వామి వారిని దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా భోగి పండుగ

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండలంలోని భోగి పండుగ ఘనంగా జరుపుకున్నారు. శనివారం తెల్లవారుజామున ప్రజలు సాన్నాలు ఆచరించి భోగి మంటలు వేసి సంబరాలు చేసుకున్నారు. మండలంలో గుడివాడ గ్రామంలో పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు చేతులు మీదుగా పేదలకు బట్టలు పంపిణీ చేశారు.

వ్యాయామ అలసట నుంచి..బాదములతో విముక్తి

విశాలాంధ్ర - విశాఖ సిటీ : వ్యాయామాల వల్ల కలిగే అలసట నుంచి కోలుకోవడం కోసం బాదములు తీసుకోవడం ముఖ్యమని ఆహారరంగ నిపుణులు వాఖ్యానించారు. వ్యాయామా కారణంగా మజిల్ పొందడంతో పాటుగా కొంతకాలానికి ఫిట్‌నెస్ సైతం మెరుగుపడుతుందని అప్పుడప్పుడూ వ్యాయాయాలు చేసే వ్యక్తులను కూడా మిళితం చేసి నిర్వహించిన ఓ అధ్యయనం 1 వెల్లడించే దాని ప్రకారం బాదముల కారణంగా అలసట ఆందోళన తగ్గి, రికవరీ సమయంలో లెగ్, లోయర్ బ్యాక్ బలం కూడా పెరుగు తుందన్నారు. తొలి రోజు రికవరీ వేళ కండరాలు నష్టపోకుండా కూడా కాపాడుతుందని, డేవిడ్ సీ నీమాన్, డీఆర్‌పీహెచ్, ఎఫ్ఏసీఎస్ఎం, ప్రొఫెసర్ ప్రిన్సినల్ ఇన్వెస్టిగేటర్, హ్యూమన్ పెర్‌ఫార్మెన్స్ లేబరేటరీ, అప్పలచైన్ స్టేట్ యూనివర్శిటీ, ఈ వినూత్నమైన పరిశోధనకు నేతృత్వం వహించారన్నారు. ఈ అధ్యయనానికి ఫండింగ్‌ను ఆల్మండ్ బోర్డ్ ఆఫ్ కాలిఫోర్నియా చేసిందని, డాక్టర్ నీమాన్ యొక్క బృందం ఓ బాదం స్నాక్‌తో అత్యున్నతమైన కార్బోహైడ్రేట్ సెరల్ బార్ స్నాక్‌తో సరిపోల్చి 90 నిమిషాల వ్యాయమ వ్యవధిలో పెద్దలు రికవరీ అవుతున్నారా లేదా తెలుసుకోవాలనుకున్నారని చెప్పారు.

కామ్రేడ్ స్వర్గీయ పి.వి రమణ వర్ధంతి

విశాలాంధ్ర - మునగపాక : రైతు ఉద్యమ నేత, మాజీ శాసనసభ్యులు పి.వి రమణ వర్ధంతి కార్యక్రమాన్ని మునగపాక పివి రమణ ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. రైతు నాయకులు ఏ బాలకృష్ణ, ఆళ్ల మహేశ్వర రావు సిఐటియు నాయకులు ఆర్.శంకర్రావు,వి.వి శ్రీనివాసరావు ఎస్.బ్రహ్మాజీలు, పి.వి రమణ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రైతు నాయకులు బాలకృష్ణ,సిఐటియు నాయకులు శంకరరావు మాట్లాడుతూ అభ్యుదయ భావాలకు నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనంగా ఉన్న పీవీ రమణ ఆదర్శాలను అందరూ పునుగుపుచ్చుకోవాలన్నారు. 3 సార్లు ఈ ప్రాంత ప్రజా ప్రతినిధిగా పని చేసిన ఎటువంటి ఆస్తులు సంపాదించుకోకుండా ఈ ప్రాంత రైతుల కోసం, ప్రజల కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. పి.వి రమణ గారి కాలంలో సాగిన బెల్లం రైతుల ఉద్యమం అత్యంత ప్రాచుర్యం పొంది ఈ ప్రాంత రైతు రంగానికి ఉపయోగపడిందన్నారు.కమ్యూనిస్టు భావాలతో, ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో నిత్యం పని చేశారన్నారు. ఇప్పుడు ప్రభుత్వాలు రైతాంగ వ్యతిరేక విధానాలు తెస్తూ ఆత్మహత్యలకు పురుగుతున్నాయన్నారు. సంవత్సరం పాటు ఢిల్లీలో చేసిన రైతాంగ పోరాట స్ఫూర్తితో రైతాంగ వ్యతిరేక చట్టాలు విధానాలకు వ్యతిరేకంగా ఈ ప్రాంత రైతాంగం కూడా కదిలి పోరాటం చేయడం ద్వారా పీ.వీ రమణ ఆశీయాలను ముందుకు తీసుకు వెళ్ళటం అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు నాయకులు వివి శ్రీనివాసరావు, టెక్కలి జగ్గప్పారావు, కాండ్రేగుల రాము,ఎస్ బ్రహ్మాజీ, పి.వి రమణ కుమారుడు పెంటకోట కృష్ణ, పెంటకోట ఆదినారాయణ, టెక్కలి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్ని అంటిన భోగి సంబరాలు

విశాలాంధ్ర - పద్మనాభం : మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి పల్లెలో మండలం మొత్తం గ్రామీణ వాతావరణం కాబట్టి శనివారం వేకువజాము నుండి భోగి మంటలతో పూర్తి పండగ వాతావరణం ఏర్పడింది ప్రతి పల్లిలో ప్రతి ఇంటి గుమ్మం ఎదుట రంగవల్లులతో అందంగా అలంకరించుకొని పల్లె సంక్రాంతి పండక్కు ముస్తాబయింది భోగి మరియు సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మండల స్థానిక ఎంపీపీ కే రాంబాబు, జెడ్పిటిసి ఎస్ గిరిబాబు, వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షుడు కే లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి అమజూరి అప్పారావు మండల ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈరోజు పాండ్రంగి జిల్లా పరిషత్ స్కూల్ వద్ద సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. బాల బాలికలు నృత్యాలతో గీతాలతో అందరినీ అలరించారు. తర్వాత గ్రామ పెద్దలు, నాయకులు, జెడ్పి స్కూలు ఉపాధ్యాయులు కలిసి ఆడవాళ్లకు, బాలికలకు రంగవల్లులు పోటీలు నిర్వహించారు. తర్వాత సంక్రాంతి ప్రో కబడ్డీ పేరుతో 28 గ్రామాల నుంచి వచ్చిన కబాడీ జట్టుల్లో ఈ రోజు నుంచి మూడు రోజులు పాటు నిర్వహిస్తున్నారు. ఈ యొక్క కార్యక్రమానికి పిఏసిఎస్ చైర్మన్ అమూజూరి అప్పారావు ,స్థానిక సర్పంచ్ పల్లి ఝూన్సీ మహేష్, ఇన్చార్జ్ ఎంపీటీసీ పిన్నింటి రమణ, రేవిడి ఎంపీటీసీ సూరప్పుడు, ప్రశాంత్ బాబు, వైయస్సార్ పార్టీ కన్వీనర్ పాలూరి అప్పలనాయుడు, బంక నారాయణప్ప దు జడ్పీహెచ్ స్కూల్ చైర్మన్ శిదం నారాయణప్పుడు, ఎం పి యు పి స్కూల్ చైర్మన్ చంద్రరావు, నాయకులు బైలరు అప్పలరాజు, పాండ్రంగి సన్యాసిరావు, కొండలరావు, జగ్గారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : శనివారం. రాజవొమ్మంగి సిఐగా బాధ్యతలు చేపట్టిన షేక్ బాజిలాల్ మాట్లాడుతూ మండలంలో ఎటువంటి అసాంగిక కార్యక్రమాలు జరివిన సహించేది లేదని తెలిపారు,ఇప్పటి వరకు అమలపురంలో విధులు నిర్వహించిన ఈయన బదిలీపై ఇక్కడికి వచ్చారు, రాజవొమ్మంగి, జడ్డంగి ఎస్సైలు, టిజిఎన్ ప్రసాద్, షరీఫ్, ఇతర సిబ్బంది అభినందలు తెలిపారు.

పునేం గోపాల్ ఆధ్వర్యంలో గ్రామీణ రహదాలు మరమ్మతులు

విశాలాంధ్ర - ఎటపాక : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం రాయణ పేట గ్రామ పంచాయతీ పరిధిలోని కోండిపల్లి గ్రామీణ రహదారిపై గుంతలు పడి అద్వాన్నంగా ఉన్నాయి.ఆ రహదరిపై ప్రయాణించుటకు వాహనదారులు గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రాయణపేట గ్రామ పంచాయతీ నాయకులు పూనేం గోపాల్,స్థానిక ఆర్ యంపి డాక్టర్ నరేష్ వాహన దారులు,గ్రామ ప్రజల పరిస్థితిని గమనించి, జెసిపి మరియు బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో శనివారం రహదారిపై ఉన్న గుంతలను పూడ్చి వేశారు.ఈ సందర్భంగా పునేం గోపాల్ మాట్లాడుతూ వర్షాలకు గ్రామీణ రహదారిలపై గుంతలు పడి అద్వాన్నంగా ఉన్నాయని,ఆరహదారిపై ప్రయాణించలంటే వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారు అని,ముఖ్యంగా రాత్రి వేళ ఆ రహదారులపై ప్రయాణించే సమయంలో ఎన్నో ప్రమాదాలకు గురి అయ్యేవారు అని ఆ పరిస్థితి ని గమనించి గుంతలను పూడ్చడం జరిగిందని ఆయన తెలిపారు.ఆ రహదారిపై గుంతలను పూడ్చినందుకు గ్రామ పంచాయతీ ప్రజలు పునేం గోపాల్‌కి, డాక్టర్ నరేష్ కి ధన్యవాదాలు తెలియజేశారు.

శోభన్ బాబు 87వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ గోపాలపట్నం పరిధిలో శోభన్ బాబు 87వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సినిమాలకూ ఫ్యామిలీకి స్పష్టమైన గీత గీసిన నటుడు శోభన్ బాబు. నటనకు ఎప్పుడు ఫుల్ స్టాప్ పెట్టాలో నేర్పిన అందగాడు. ముఖ్యంగా లేడీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఈయనకు ఉన్నంతగా ఎవరికీ లేదు.. ఇకపై ఎవరికీ రాదు కూడా. శోభన్ బాబు 87వ జయంతిని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో నందవరపు సోములు ప్రసంగించారు. ముందుగా శోభన్ బాబు విగ్రహానికి పూలమాలవేసి అందరూ నివాళులు అర్పించారు.

ఘనంగా భోగభాగ్యాల భోగి... సకల శుభాల సంక్రాంతి

వర్తక సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జోగేశ్వరరావు, బేతాళుడు

విశాలాంధ్ర - చింతపల్లి : భోగ భాగ్యాల భోగి పండుగను చింతపల్లిలో శనివారం ఘనంగా నిర్వహించారు. వర్తక సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొడ్డేటి జోగేశ్వరరావు, పెద్దిరెడ్ల బేతాళుడు ఆధ్వర్యంలో నిర్వహించిన భోగి మంటల వద్ద ప్రజలు శీతల వాతావరణాన్ని తట్టుకునేందుకు తెల్లవారుజామునే భోగిమంటల వద్దకు గుమి గూడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భోగ భాగ్యాల భోగి పండగ తోపాటు ప్రతి ఇంట సకల శుభాలు కలిగించే సంక్రాంతి పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకోవాలని వారు ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

దివ్యాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ

విశాలాంధ్ర - పాయకరావుపేట : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెల రాజబాబు, మాజీ పట్టణ అధ్యక్షుడు మజ్జూరి నారాయణరావు ఆధ్వర్యంలో దివ్యాంగులు ముగ్గురికి 25 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు, దుస్తులు, నగదు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సూరిబాబు, గొల్లపల్లి నాగు, భజంత్రీల శివ, పడాల కోటి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరొకరికి గాయాలు

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్ : మండలంలో రేగుపాలెం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాయి.ఈ ఘటనపై రూరల్ ఎస్సై కె.సన్నిబాబు తెలిపిన వివరాల ప్రకారం విశాఖపట్నం నుంచి తుని వైపు వెళ్తున్న స్విఫ్ట్ డిజైర్ కార్, ఎస్.రాయవరం వెంకటాపురం గ్రామం నుంచి దువ్వాడ మోహన్ కుమార్ అనే వ్యక్తి ఎపి31టిఎన్ 1410 అనే నెంబర్ గల ఆటోలో తన స్వగ్రామమైన రజాలకు వెళ్తుండగా శనివారం నాడు ఉదయం యలమంచిలి మండలం రేగుపాలెం జాతీయ రహదారి వద్ద యూ టర్న్ తీసుకుంటుండగా స్విఫ్ట్ డిజైర్ కార్ ఢీకొట్టడంతో ఆటో నడుపుతున్న దువ్వాడ మోహన్ కుమార్ (35)మృతి చెందగా, ఆటోలో ప్రయాణిస్తున్న పూడి పైడికొండకు గాయాలయ్యానని తెలిపారు.

పేకాట, కోడిపందాలు శిబిరాలు పై పోలీసులు దాడులు

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండలంలోని పేకాట, కోడిపందాలు శిబిరాలు పై పోలీసులు దాడులు నిర్వహించారు. స్థానిక ఎస్సై పొన్నాడ ప్రసాదరావు అందించిన వివరాల ప్రకారం పెద ఉప్పలం గ్రామంలో కోడిపందాలు జరుగుతున్న సమాచారం తో దాడులు చేయడం తో తొమ్మిది మంది ని అదపులో తీసుకుని నాలుగు కోళ్లు, 7500 నగదు స్వాధీనం చేసుకున్నారు. యస్. రాయవరంలో పేకాట ఆడుతున్న నాలుగు వ్యక్తులు అదుపులోకి తీసుకుని 1300 నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

30 కుటుంబాలకు దుప్పట్లు, చీరలు పంపిణీ

విశాలాంధ్ర - సీలేరు : సీలేరు ఎస్సై జె.రామకృష్ణ శనివారం జికెవీధి మండలం వలసగడ్డ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 30 కుటుంబాలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

స్నేహ భావాన్ని పెంపొందించేవి క్రీడలే : కార్పొరేటర్ మొల్లి హేమలత

విశాలాంధ్ర - మధురవాడ : స్నేహ భావాన్ని పెంపొందించేవి క్రీడలేనని 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత అన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి ఏడాదిలాగే బోట్టవానిపాలెం శివార్లలో నిర్వహిస్తున్న బి.వి.పి.బొట్టవానిపాలెం ప్రీమియర్ లీగ్ 2023 పోటీలను ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ఆమే శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె యువత ప్రతి సామాజిక స్ఫూర్తితో ప్రాంతీయ అభివృద్ధిలో పాల్గొనాలని, సంక్రాంతి పండుగ సమయంలో చెడు మార్గంలో వెళ్లకుండా యువత క్రీడా స్ఫూర్తిని చాటడం శుభపరిణామమని ఆమె అన్నారు. కుటుంబ సభ్యులతో సంతోషంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని తెలిపారు. 13 నుండి 16వ తారీకు వరకు సంక్రాంతి పండుగ నాలుగు రోజులు జరిగే ఈ క్రికెట్ పోటీలలో స్థానిక 5జట్లు పోటీ పడుతున్నాయని, బి.వి.పి.ప్రీమియం లీగ్ నిర్వాహకులు మీడియాకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, భీమిలి టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి శ్రీను, ఈగల రవికుమార్, నమ్మి అప్పలస్వామి, దాసరి గోవిందా, నమ్మి సూర్య అప్పారావు, కొర్రాయి మంగ రాజు, నమ్మి నవ్యశ్రీ, మేడబోయిన సూర్య మాస్టర్, దాసరి నాయుడు బాబు, కొర్రాయి సురేష్, బమ్మిడి సూరి, కొయ్యన చిన్న, మెడబోయిన వర ప్రసాద్, డాక్టర్ కిరణ్, బొట్ట రామ సత్యం, ఇమంది అప్పల రాజు, నమ్మి పెద రమణ, బొట్ట సురేష్, ముగడ సత్యం, గౌతమి వెంకటి, బొట్ట అప్పలరాజు, నమ్మి చిన రమణ, దాసరి భాస్కర రావు, దాసరి శ్రీను పాల్గొన్నారు.

ఆదివారం
15-01-2023
విశాఖపట్నం ప్రచురణ
సంపుటి : 10, సంచిక : 351
పేజీలు : 8, వెల: రూ.6.00
Simultaneously published from
Visakapatnam, Vijayawada, Hyderabad,
Kurnool, Tirupathi, Karimnagar, Khammam

www.visalaandhra.com
స్థాపితం : 1952

విశాలాంధ్ర

VISALAANDHRA Regd No.VJ/042/2021-23

అక్షరాక్షరం అభ్యుదయం



చీరాలలో జల్లి విల్సన్, సింగరకొండ తదితర నాయకత్వంలో జీవో ప్రతులు దగ్ధం

నారావారిపల్లెలో జీవోను దగ్ధం చేస్తున్న చంద్రబాబు టిడిపి నాయకులు

భోగిమంటల్లో జీవో వన్

- రాజకీయాలకతీతంగా పెద్దసంఖ్యలో పాల్గొన్న ప్రజలు
- ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్
- లేనిపక్షంలో ప్రజాగ్రహానికి మసికాక తప్పదని నేతల హెచ్చరిక

రాష్ట్రవ్యాప్తంగా వెల్లువెత్తిన నిరసన

విశాలాంధ్ర బ్యూరో- అమరావతి : ప్రజాస్వామిక హక్కులను కాలరాసేలా జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెం.1ను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ శ్రేణులు భోగిమంటల్లో జీవో ప్రతులను దహనం చేశారు. ఈ నిరసన కార్యక్రమాల్లో సీపీఐ, ప్రజా సంఘాల కార్యకర్తలతో పాటు, సీపీఎం, టీడీపీ తదితర అన్ని పార్టీలకు చెందిన ప్రజలు రాజకీయాలకతీతంగా పెద్దసంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నియంతృత్వ విధానాలను ఎండగట్టారు. జీవో 1ని వెంటనే ఉపసంహరించుకోకపోతే ప్రభుత్వ పతనం ఖాయమని నేతలు స్పష్టం చేశారు. రాజ్యాంగ హక్కులను కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎటువంటి త్యాగాలకైనా వెనుకాడబోమని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చేసిన తప్పును సరిదిద్దుకోకపోతే ప్రజాగ్రహానికి మసికాక తప్పదని హెచ్చరించారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తన స్వగ్రామమైన నారావారిపల్లెలో భోగిమంటల్లో జీవో ప్రతులను వేసి తగులబెట్టగా, ఒంగోలులో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, చీరాలలో సీపీఐ రాష్ట్రకార్యదర్శివర్గసభ్యులు జల్లి విల్సన్, కర్నూలు జిల్లా పత్తికొండలో పి.రామచంద్రయ్య, ఏలూరులో డేగా ప్రభాకర్, నూజివీడులో అమర్‌భవన్ వద్ద సీపీఐ జాతీయ కార్యవర్గసభ్యులు అక్కినేని వనజ, తుళ్లూరులో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధానకార్యదర్శి కేవీవీ ప్రసాద్, గొల్లపూడిలోని ఏఐటీయూసీ కార్యాలయం వద్ద రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, శ్రీకాకుళం జిల్లా నిమ్మాడలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్ నాయుడు తదితరులు జీవో ప్రతులను భోగిమంటల్లో వేసి దగ్ధం చేశారు.

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే జీవో : జల్లి విల్సన్

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా వైసీపీ ప్రభుత్వం జీవో 1ని తీసుకొచ్చిందని జల్లి విల్సన్ విమర్శించారు. బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గంలో సీపీఐ,ఏఐటీయూసీ నాయకులతో కలిసి బస్టాండ్ నుంచి గడియార స్థంభం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జీవో నెం.1 ప్రతులను గడయార స్థంభం సెంటర్లో జల్లి విల్సన్, పార్టీ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1857లో సిపాయిల తిరుగుబాటును అణిచివేసే

- మిగతా 2 లో

కొండెక్కిన ధరలు
ఆవిరైన ఆశలు!

- పేదల్లో కానరాని సంక్రాంతి శోభ
- అందుబాటులో లేని నిత్యావసరాలు
- నైరాశ్యంలో మధ్యతరగతి కుటుంబాలు
- 'మాండస్'తో బక్కచిక్కిన రైతు
- నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం

విశాలాంధ్ర-డిజిటల్: తెలుగు రాష్ట్రాల్లో సంతోషాల సంక్రాంతి ఈ ఏడాది పేదలకు పస్తులనే మిగిల్చింది. ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి. పప్పు, బెల్లం, నూనె తదితర నిత్యావసరాల ధరలు ఆకాశం నుంచి దిగిరాకపోవడంతో పిండి వంటలకు పేదలు దూరమయ్యారు. సంక్రాంతి అంటే అరిసెలు, పిండివంటలు చేసుకోవడం సంప్రదాయం. అయితే, ప్రస్తుత పరిస్థితి కొత్త అల్లుళ్లకు సైతం పిండి వంటలు రుచి చూపించలేని పరిస్థితి. ఏ వస్తువు కొనాలన్నా ధరలు కొండెక్కి కూర్చోవడంతో సంక్రాంతి సంబరాలు ఆవిరైపోయాయి. పేదల్లో ఆనందం పండించే పండుగ... గొప్పోళ్లకే పరిమితమైంది. కాయకష్టం చేస్తూ ధాన్యం పండించే రైతన్నపై మాండస్ తుపాను విరుచుకుపడటం, మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవడంతో బక్కచిక్కిన రైతు పండుగ రోజున ఆకాశం వైపు చూడడం తప్ప సంబరాలవైపు కన్నెత్తి చూసే భాగ్యం కరువైంది. నానాటికీ నిత్యావసరాలు ఆకాశాన్నంటడం, పేద, మధ్య, దిగువ మధ్య తరగతి ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోవడంతో సంక్రాంతి పండుగ వెలవెల బోతోంది. వాస్తవ కొరతకు కృతిమ కొరత తోడుకావడంతో విలవిల్లాడుతున్నారు. ధరలు పెరిగినంత

- మిగతా 2 లో

నెత్తురోడిన బరులు

- తొలిరోజే రూ.100 కోట్ల వ్యాపారం
- అందుబాటులో ఎల్ఈడీ స్క్రీన్లు, విద్యుత్ లైట్లు
- ఇతర ప్రాంతాల నుంచి ప్రముఖుల రాక
- లాడ్జిలు, హోటళ్లు ఫుల్లు
- పోలీసులపై రాజకీయ ఒత్తిళ్లు

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: సంక్రాంతి వేళ రాష్ట్రంలో కోడిపందాలు జోరుగా సాగాయి. తొలిరోజు భోగి పండగ నాడే బరులు నెత్తురోడాయి. ప్రత్యేకించి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో నిర్భయంగా, నిరాటంకంగా, అధికార యంత్రాంగం ఆదేశాలు లెక్కచేయకుండా జూదం మూడు పువ్వులు-ఆరుకాయలుగా సాగింది. సంక్రాంతి సంబరాల్లో సంప్రదాయక కోడిపందాలకు స్వస్తి చెప్పడంలో ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం విఫలమైంది. కోడిపందాల నిర్వాహకులు పోలీసుల ఆంక్షలను బేఖాతరు చేశారు. కత్తులు కట్టి కోళ్లను బరిలోకి దించారు. యథేచ్ఛగా కోడిపందాలు

- మిగతా 2 లో

సార్వత్రిక ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీలదే
ప్రధాన పాత్ర

- బీజేపీకి ప్రత్యామ్నాయం లేదనడం పొరపాటు
- సీఏఏతో ముస్లింల అణచివేత
- కాంగ్రెస్ గెలుపు సందేహాత్మకం
- పీటీఐ ఇంటర్వ్యూలో ఆర్థికవేత్త అమర్త్య సేన్



కోల్‌కతా: దేశంలో బీజేపీకి ప్రత్యామ్నాయమే లేదని అనుకోవడం తప్పని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీలే కీలకపాత్ర పోషిస్తాయని, బలహీనమైన కారణంగా కాంగ్రెస్ గెలుపు సందేహాత్మకమని ప్రముఖ ఆర్థికవేత్త, నోబెల్ గ్రహీత అమర్త్య సేన్ (90) అన్నారు. ఆయన పీటీఐకిచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ప్రస్తుత రాజకీయాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. పౌరసత్వ సవరణ చట్టం ద్వారా

- మిగతా 2 లో

పెరూ ప్రభుత్వ రాజీనామాకు భారీ ర్యాలీ

పెరూ అధ్యక్షురాలు డినా బోలువార్టే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనకారులు లిమా రాజధాని పెరూలో నిరసన చేపట్టారు. పెరూ మాజీ అధ్యక్షుడు పెడ్రో కాస్టిల్లో అరెస్ట్ అనంతరం గతేడాది డిసెంబర్ నుండి దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు చెలరేగుతున్నాయి.

వివరాలు 2లో

ఇదీ లోకం!

చాలా బాగుంది కదా ! ఒప్పుకో !

నేటి నుంచి వందే భారత్ ఎక్స్‌ప్రెస్

- ఉదయం 10.30కి సికింద్రాబాద్ నుంచి ప్రారంభం
- గందరగోళపరుస్తున్న చార్జీల వ్యత్యాసం

తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఆదివారం ప్రారంభం కానుంది. సికింద్రాబాద్ - విశాఖపట్నం మధ్య నడిచే ఈ రైలును ఢిల్లీ నుంచి ప్రధాని మోదీ ఆదివారం వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. 16వ తేదీ సోమవారం నుంచి ఈ రైలు ప్రయాణికులకు అందుబాటులోకి వస్తుంది.

2లో

సంక్రాంతి సందడి
రెండురోజుల్లో లక్షన్నర వాహనాలు

హైదరాబాద్ నుంచి విజయవాడకు

విశాలాంధ్ర బ్యూరో- అమరావతి : సంక్రాంతి పండుగ వచ్చిందంటే విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి వాహనాల రద్దీతో కిక్కిరిసిపోతోంది. దాదాపు ఆరు దశాబ్దాల పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు హైదరాబాద్ రాజధానిగా ఉండడంతో ప్రస్తుత విభజిత ఏపీలోని దాదాపు అన్ని జిల్లాలు, గ్రామాలకు చెందినవారు భాగ్యనగరంలో స్థిరపడ్డారు. దీంతో సంక్రాంతికి వారంతా స్వగ్రామాలకు చేరుకోవడం ఆనవాయితీ. దీనికితోడు సంప్రదాయ కార్యక్రమాల్లో భాగంగా కోస్తా జిల్లాల్లో కోడి పందాల ఆటల నిర్వహణ ప్రత్యేక ఆకర్షణ. దీంతో భోగికి రెండు రోజుల ముందు నుంచే హైదరాబాద్‌లో నివసించే ఈ ప్రాంతవాసులంతా కార్లు, బస్సులు, రైళ్లలో ఇక్కడకు పెద్దసంఖ్యలో చేరుకుంటారు. నెల రోజుల ముందునుంచే బస్సులు, రైళ్ల రిజర్వేషన్‌లన్నీ భర్తీ అవుతుంటాయి. ప్రభుత్వం కూడా ఏ పండుగకు లేని విధంగా సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రత్యేక రైళ్లు, బస్సులు పెద్దసంఖ్యలో హైదరాబాద్ నుంచి విజయవాడకు నడపడమే ఈ పండుగ ప్రత్యేకతకు నిదర్శనంగా పేర్కొనవచ్చు. కేవలం గత రెండు రోజుల్లో టోల్‌గేట్ లెక్కల ప్రకారం కార్ల సంఖ్య రెండు లక్షలు దాటిందంటే సంక్రాంతి రద్దీ ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పంతంగి టోల్‌గేట్ వద్ద ఈ నెల 12వ తేదీ 56,500 వాహనాలు, 13వ తేదీ 67,500 కార్లు దాటినట్లు తెలియజేయగా, 14వ తేదీ కూడా 40వేల పైచిలుకు వాహనాలు హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్లినట్లు టోల్‌గేట్ నిర్వాహకులు చెపుతున్నారు.